ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్, చైనా తమ సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో చూడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పునరుద్ఘాటించారు.

2. న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ఈరోజు ముగుస్తుంది.

3. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు రోజుల పర్యటన నిమిత్తం ముంబైకి బయలుదేరి వెళ్లారు.

4. మహిళల టీ20 ఆసియా కప్ క్రికెట్ లో భాగంగా ఈరోజు దుబాయ్ లో జరిగే ఫైనల్ మ్యాచ్ లో భారత్, శ్రీలంకతో తలపడుతుంది.

----------------------------

**EVE PM BILATERALS**

భారత్, చైనా తమ సంబంధాలను వ్యూహాత్మక, దీర్ఘకాలిక దృక్పథంతో చూడాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ పునరుద్ఘాటించారు. న్యూఢిల్లీలో నిర్వహించిన బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా జరిగిన ద్వైపాక్షిక సమావేశంలో, గత ఏడాది ఆగస్టులో థాంజిన్‌లో జరిగిన వారి చివరి సమావేశం నుండి భారత్-చైనా ద్వైపాక్షిక సంబంధాలలో సాధించిన స్థిరమైన పురోగతిని ఇరువురు నేతలు స్వాగతించారు. గౌరవం, సున్నితత్వం, ప్రయోజనం అనే మూడు పరస్పర సూత్రాల ద్వారా ఇరుదేశాలు మార్గనిర్దేశం చేసుకోవాలని ప్రధాని చెప్పారు. సరిహద్దు సంబంధిత సమస్యలపై ఇప్పటికే ఉన్న ఒప్పందాలు, అవగాహనలను ఇరుపక్షాలు పాటించాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు.

ప్రజల సంబంధాలు, సాంస్కృతిక, వ్యాపార సంబంధాల పురోగతిని ఇరువురు సమీక్షించారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్థిక, వాణిజ్య సంబంధాల ప్రగతికి పటిష్టమైన సప్లయ్ చైన్ నిర్మాణం అవసరమని ఇరువురు నాయకులు అభిప్రాయపడ్డారు.

**NSD**

-----------------------

**BRICS SUMMIT DAY 2**

న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం ఈరోజు  ముగుస్తుంది. రెండు రోజుల పాటు జరిగే ఈ శిఖరాగ్ర సమావేశం నిన్న భారత్ మండపంలో ప్రారంభమైంది. ఈ శిఖరాగ్ర సమావేశం మొదటి రోజే బ్రిక్స్ దేశాలు న్యూఢిల్లీ డిక్లరేషన్ 2026ను ఆమోదించాయి. చర్చలు, సంప్రదింపులు , దౌత్యం ద్వారా అంతర్జాతీయ వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవడానికి తాము కట్టుబడి ఉన్నామని బ్రిక్స్ దేశాలు పునరుద్ఘాటించాయి. పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తతలు నిరంతరం పెరుగుతుండటంపై బ్రిక్స్ సభ్య దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పరిస్థితిని మరింత తీవ్రతరం చేసే చర్యలకు అతీతంగా గరిష్ట సంయమనం పాటించాలని వారు పిలుపునిచ్చారు. గత ఏడాది ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని వారు తీవ్రంగా ఖండించారు. ఉగ్రవాదాన్ని అన్ని రూపాలలో, ఎదుర్కోవడానికి ,zero tolerance విధానాన్ని అవలంబించడం  తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు.కాగా  భారత్ ఈ శిఖరాగ్ర సమావేశానికి  ఆతిథ్యం ఇవ్వడం ఇది నాలుగవసారి.

పటిష్టత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత సమ్మిళిత ప్రపంచ వృద్ధి కోసం భవిష్యత్తును తీర్చిదిద్దడం' అనే అంశంపై జరిగే సమావేశంలో ఈరోజు బ్రిక్స్ సభ్య, భాగస్వామ్య దేశాలు పాల్గొంటాయి. ఈ సమావేశంలో భాగస్వామ్య దేశాలైన బెలారస్, బొలీవియా, కజకిస్తాన్, క్యూబా, మలేషియా, నైజీరియా, థాయ్‌లాండ్, ఉగాండా, ఉజ్బెకిస్తాన్, వియత్నాం పాల్గొంటాయి. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కజకిస్తాన్, ఫిలిప్పీన్స్, ఈజిప్ట్, దక్షిణాఫ్రికా, బురుండి అధ్యక్షులతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహిస్తారు. నైజీరియా, ఉగాండా

ఉపాధ్యక్షులతో కూడా మోదీ సమావేశమవుతారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ న్యూఢిల్లీ డిక్లరేషన్ సభ్య దేశాల ఉమ్మడి సంకల్పానికి స్పష్టమైన దిశానిర్దేశం చేసిందని, ఈ తీర్మానాలను ఆచరణలోకి తేవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

**S/B: Narendra Modi**

**NSD**

------------------------

**BRICS CULTURE PERFORMANCE**

నిన్న సాయంత్రం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన బ్రిక్స్ నాయకుల శిఖరాగ్ర సమావేశ విందులో నవరస - ది యూనివర్సిటీ ఎమోషన్స్ ' అనే ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ఈ సాంస్కృతిక కార్యక్రమంలో బ్రిక్స్ సభ్య దేశాల సమిష్టి లక్ష్యాన్ని సంస్కృతులను ప్రదర్శించారు. ఇందులో బ్రిక్స్ సభ్య, భాగస్వామ్య దేశాల సంగీతకారులు ఒక ప్రత్యేకమైన సహకార సంగీత ప్రదర్శన కోసం ఏకమయ్యారు. విభిన్న సంగీత సంప్రదాయాల నుండి స్ఫూర్తి పొంది, ఈ సింఫనీ బ్రిక్స్ కుటుంబ వైవిధ్యం, సాంస్కృతిక వైభవం ఐక్యతా స్ఫూం ప్రతిబింబించే ఒక ఉమ్మడి కళాత్మక కార్యక్రమంగా ఆకట్టుకుంది. ఈ సింఫనీ బ్రిక్స్ దేశాల విభిన్న వాద్య పరికరాలను ప్రదర్శించింది. ఇది భారతదేశపు శాస్త్రీయ నృత్య సంప్రదాయాలతో సంగీతం , సమ్మేళనాన్ని ఆవిష్కరిస్తూ, దేశాల మధ్య సంగీత సంస్కృతులను అనుసంధానించింది.

**NSD**

------------------------

**SHAH MUMBAI VISIT**

కేంద్ర హోం మంత్రి అమిత్ షా మూడు రోజుల పర్యటన నిమిత్తం ముంబైకి బయలుదేరి వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా అమిత్ షా ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ ముంబై'ని సందర్శించడంతో పాటు, హిందీ భాష ప్రాముఖ్యతపై నిర్వహించే ఆరవ అఖిల భారత రాజభాష సమ్మేళనంలో

పాల్గొంటారు. ఏషియాటిక్ సొసైటీ ఆఫ్ ముంబైలో గణేష్ జ్ఞానారతి పేరుతో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హస్తప్రతుల ప్రదర్శనను హోం మంత్రి ప్రారంభిస్తారు. అలాగే, అక్కడి గ్రంథాలయాన్ని సందర్శించి, హస్తప్రతుల పరిరక్షణ, ప్రయోగశాల పనితీరును పరిశీలిస్తారు అనంతరం, సభను ఉద్దేశించి హోమ్ మంత్రి ప్రసంగిస్తారు.

ఈరోజు మధ్యాహ్నం BKC లోని 'భారత్ డైమండ్ బౌర్స్'లో జరిగే GJEPC అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి అమిత్ షా హాజరుకానున్నారు. అలాగే, అమిత్ షా లాల్‌బాగ్చా గణపతిని'ను కూడా దర్శించి పూజ నిర్వహిస్తారు.

**NSD**

------------------------

**SHIVRAJ-LAKHPATI DIDI**

వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ నిన్న దేశవ్యాప్తంగా ఉన్న లక్షపతి దీదీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన-గ్రామీణ్ లబ్ధిదారులతో వర్చువల్ సంభాషించారు. మహిళలు లక్ పతి దిదీలుగా మారడం ద్వారా సాధికారతకు ఒక ఉదాహరణగా నిలిచారని చౌహాన్ పేర్కొన్నారు. వారి కష్టాన్ని, ఆత్మవిశ్వాసాన్ని చూసి ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ మహిళలు లక్ పతి దీదీలుగా మారడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని చౌహాన్ చెప్పారు.

**NSD**

------------------------

**ANTHROPIC CEO-AI**

వేగంగా వృద్ధి చెందుతున్న కృత్రిమ మేధ సాంకేతికతను పరిమితంగా వినియోగించాలని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోడెయ్ పిలుపునిచ్చారు. సాంకేతికతకు అనుగుణంగా భద్రతా చర్యలు తీసుకోవడానికి సమయం పడుతుందని ఆయన అన్నారు. ప్రటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టకపోతే కేవలం ఆరు నుండి 12 నెలల్లోగా ఏఐ ఒక సాంకేతికత రంగంలో పూర్తిగా

నాయకత్వం వహించి , పెను మార్పులకు దారి తీస్తుందని , ఏఐ దుర్వినియోగ అవకాశలు పెరుగుతాయని అమోడెయ్ హెచ్చరించారు. ఏఐ అభివృద్ధి కొనసాగాలని, కానీ ప్రమాదాలు తీవ్రమైనవని, వాటిని పరిష్కరించడానికి కంపెనీలకు, ప్రభుత్వాలకు సమయం అవసరమని ఆయన అన్నారు. ఓపెన్ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్మన్, ఎక్స్ఏఐ అధిపతి ఎలాన్ మస్క్ ఈ పిలుపుకు మద్దతు తెలిపారు. సైబర్దాడులు, నిఘా , జీవాయుధాలకు దోహదపడే పరిశోధనలతో సహా ప్రమాదకర మైన కార్యకలాపాల కోసం తమ వ్యవస్థను ఉపయోగించే ప్రయత్నాలను ఇప్పటికే తాము అడ్డుకున్నామని ఆంత్రోపిక్ సంస్థ తెలిపింది.

**NSD**

------------------------

**NEPAL FLOOD TOLL**

నేపాల్లో ఆకస్మిక వరదల కారణంగా మృతి చెందిన వారి సంఖ్య 1,386కు పెరిగింది. వరద ప్రభావిత ఎనిమిది జిల్లాల నుంచి మరిన్ని మృతదేహాలను వెలికితీశారు. గత నెల 26వ తేదీన నేపాల్-టిబెట్ సరిహద్దు సమీపంలో మంచు-రాతి హిమపాతం కారణంగా సంభవించిన ఈ వరదలు, ఉత్తర ,మధ్య నేపాల్లోని పట్టణాలు, గ్రామాలను ధ్వంసం చేశాయి. వెలికితీసిన మృతదేహాలలో ఇప్పటివరకు 104 మృతదేహాలను గుర్తించి కుటుంబాలకు అప్పగించామని జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ తెలిపింది.  ఇప్పటికీ సుమారు 5,130 మంది గల్లంతైనట్లు సమాచారం. భద్రతా దళాలు గాలింపు, సహాయక చర్యలను కొనసాగిస్తున్నాయి. ఇప్పటివరకు 13,700 మందికి పైగా ప్రజలను రక్షించగా, 339 మంది ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారు.ఇదిలా ఉండగా, రసువా, నువాకోట్ ధాడింగ్ జిల్లాల్లోని తాత్కాలిక నివాసాలలో  3,700 మందికి పైగా ప్రజలు ఆశ్రయం పొందుతున్నారు.

**NSD**

------------------------

**CRICKET-T20 ASIA CUP**

దుబాయ్ వేదికగా జరుగుతున్న మహిళల టీ20 ఆసియా కప్ క్రికెట్ ఫైనల్ మ్యాచ్ లో భారత్ ఈరోజు శ్రీలంకతో తలపడుతుంది. ఈ మ్యాచ్  భారత కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. ఏడుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన భారత్, గ్రూప్ A లో మూడు విజయాలతో అగ్రస్థానంలో నిలిచింది, సెమీఫైనల్‌లో బంగ్లాదేశ్‌ను భారత్  40 పరుగుల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది. శ్రీలంక కూడా తమ గ్రూప్ మ్యాచ్‌లన్నింటిలోనూ గెలిచి, సెమీఫైనల్‌లో పాకిస్థాన్‌ను నాలుగు వికెట్ల తేడాతో ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.

**NSD**

------------------------

**CRICKET - IND-AFG T20I**

భారత్, ఆఫ్ఘనిస్తాన్ ల మధ్య జరిగే మూడు మ్యాచ్‌ల పురుషుల T20 అంతర్జాతీయ క్రికెట్ సిరీస్ లో భాగంగా మొదటి టీ20 మ్యాచ్ ఈరోజు ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభమవుతుంది. రెండవ టీ20 మంగళవారం, చివరి మ్యాచ్ గురువారం జరుగుతుంది. టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వైస్ కెప్టెన్‌గా తిలక్ వర్మ భారత జట్టుకు నాయకత్వం వహించనున్నారు. పేస్ బౌలింగ్ లో జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, యశ్ ఠాకూర్ ఉన్నారు.  యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీకి కూడా ఈ జట్టులో చోటు దక్కింది.

**NSD**

------------------------

**TENNIS-ATP CHALLENGER**

వియత్నాంలోని ఫాన్ థియెట్‌లో జరుగుతున్న టెన్నిస్ స్పోర్ట్ ఫెస్టివల్ ఛాలెంజర్‌లో భారత క్రీడాకారుడు ఎస్.డి. ప్రజ్వల్ దేవ్, ఫ్రాన్స్‌కు చెందిన కాన్‌స్టాంటిన్ బిట్టౌన్ కౌజ్మిన్ జోడి రెండవ ఏటీపీ ఛాలెంజర్ డబుల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నారు.

**NSD**

------------------------

**IMD - WEATHER**

గుజరాత్ లో ఈరోజు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరిస్తూ భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మధ్యప్రదేశ్, సౌరాష్ట్ర, కచ్‌లలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా వాతావరణ శాఖ తెలిపింది. కోస్తా ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, పంజాబ్, చండీగఢ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కిం ఈశాన్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD పేర్కొంది. బీహార్, జార్ఖండ్ , అండమాన్ నికోబార్‌లలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**SINGHAL:MEENU EP-I 12.09.2026**
**EVE PM BILATERALS**

Prime Minister Narendra Modi and President of China, Xi Jinping today reaffirmed that India and China should take a strategic and long term perspective of their ties and differences should not become disputes. During their bilateral meeting on the sidelines of BRICS Summit in New Delhi, the two leaders welcomed the steady progress in India-China bilateral relations since their last meeting in Tianjin in August last year. Prime Minister highlighted that both sides must be guided by three mutuals- mutual respect, mutual sensitivity and mutual interest. He emphasized that peace and tranquility in the border areas remains an essential basis for the continued development of bilateral relations. He underlined the need for both sides to observe existing agreements and understandings on border related issues. The two leaders expressed commitment to a fair, reasonable, and mutually acceptable resolution of the boundary question proceeding from the political perspective of their overall bilateral relations and the long-term interests of the two peoples.

External Affairs Ministry said in a statement thatthe two leaders took note of the progress in people-to-people ties and underscored the need to further promote cultural exchanges, business linkages and greater mobility

between the two countries. On economic and trade relations, they underlined the need to address each other's concerns, including structural trade imbalance and supply chain issues, and facilitation of meaningful and predictable market access.

The two leaders agreed that both sides must continue to expand common ground on regional and global issues, and in addressing challenges.

Earlier in the day, Prime Minister Modi held a series of bilateral meetings with his counterparts from Ethiopia, Malaysia and Vietnam as well as Crown Prince of Abu Dhabi on the sidelines of the Summit. The Prime Minister began his bilateral engagements by holding talks with his Ethiopian counterpart Dr Abiy Ahmed Ali. The Ministry of External Affairs said in a statement that the two leaders held discussions aimed at further strengthening the bilateral Strategic Partnership. Both the leaders reviewed progress across key sectors, including economic cooperation, defence and security partnership, and capacity building. The meeting built on Prime Minister Modi's historic visit to Addis Ababa in December 2025. The two leaders also exchanged perspectives on regional and international developments of mutual interest and reaffirmed their commitment to close cooperation in multilateral fora. During the meeting, Prime Minister Modi expressed appreciation for Ethiopia's participation in the 18th BRICS Summit and noted that its presence helped in reinforcing the collective voice of the Global South.

The Prime Minister also held bilateral talks with his Malaysian counterpart Anwar Ibrahim. During the meeting, the two leaders reviewed the progress in bilateral cooperation across a range of areas, including trade and investment, defence and security and people-to-people ties. They also took stock of the outcomes of Prime Minister Modi's visit to Malaysia in February this year. Mr Modi appreciated Malaysia's continued support in strengthening ASEAN-India relations. The leaders exchanged views on key regional and global issues of mutual interest and expressed their continued commitment to advancing the India-Malaysia Comprehensive Strategic Partnership.

In the meeting with his Vietnamese counterpart Le Minh Hung, Prime Minister Modi welcomed Vietnam's participation in the BRICS Summit as a Partner Country. The Ministry of External Affairs said that the meeting provided an opportunity for both leaders to review the progress made in bilateral ties, which were elevated to an Enhanced Comprehensive

Strategic Partnership during the State Visit of Vietnamese President, To Lam to India in May this year. Both leaders also exchanged views on various regional and global issues of mutual importance, and reaffirmed the commitment to further strengthening their partnership.

India and Vietnam share a time-tested friendship rooted in shared civilizational heritage, mutual trust and understanding. Vietnam is a key pillar of India's Act East Policy and an important partner in India's broader engagement with Southeast Asia.

The Prime Minister also held bilateral talks with Crown Prince of Abu Dhabi Sheikh Khaled bin Mohamed bin Zayed Al Nahyan. During the meeting both sides reiterated the significance of the India-UAE Comprehensive Strategic Partnership, which is built on strong political, cultural, commercial, energy, and people-to-people relations. Both sides also agreed that the two countries will continue to work closely to advance shared interests and priorities and further strengthen BRICS cooperation. The two leaders positively noted the announcement by UAE’s International Holding Company’s to invest in the development of a 11.5 billion US Dollar integrated greenfield aluminium project in Odisha. The project is expected to position Odisha as a global aluminium manufacturing hub.<>

**<><><>BRICS TEAM/1931 hrs**

**SHUKLA::DIVYA MP-I**
**13.09.2026**

**BRICS SUMMIT DAY 2**

Today is the second and final day of the BRICS summit. The two-day summit began yesterday at Bharat Mandapam in New Delhi. The BRICS nations adopted the New Delhi Declaration 2026, on the first day of the Summit itself. The BRICS nations reiterated their commitment to the peaceful resolution of international disputes through dialogue, consultation and diplomacy. The leaders also expressed their concern over the continued escalation of tensions in West Asia and called for exercising maximum restraint, as well as avoiding actions that could further aggravate the situation. They also strongly condemned the terrorist attack in Jammu and Kashmir on 22 April last year in the strongest terms and reaffirmed their commitment to combating terrorism in all its forms and

manifestations. India is organizing the Summit for the fourth time. Our correspondent has filed this report:

**(V/C - DIPENDRA/ANAND MAIL)**

***Today BRICS Member and Partner Countries will participate in the session based on Resilience, Innovation, Cooperation and Sustainability: Shaping the Future for Inclusive Global Growth. The ten partner countries are Belarus, Bolivia, Kazakhstan, Cuba, Malaysia, Nigeria, Thailand, Uganda, Uzbekistan and Vietnam. After the conclusion of the session, Prime Minister Narendra Modi will hold bilateral meetings with Presidents of Kazakhstan, Philippines, Egypt, South Africa and Burundi. He will also hold meetings with Vice Presidents of Nigeria and Uganda. The Summit is being held under India's BRICS chairship, with the theme, Building for Resilience, Innovation, Cooperation and Sustainability. With BRICS team, Anand Kumar, Akashvani News Delhi.***

**BRICS TEAM/0357**

**SHUKLA MP-I 13.09.2026**

**BRICS CULTURE PERFORMANCE**

A special cultural performance, Navarasa - The Universe of Shared Emotions was presented during the BRICS Leaders' Summit Gala Dinner hosted by the Prime Minister at Bharat Mandapam in New Delhi yesterday evening. The cultural event featured the BRICS Symphony - One Rhythm, Many Cultures, bringing together musicians from BRICS Members and Partner countries in a unique collaborative musical performance. Drawing on diverse musical traditions, the Symphony created a shared artistic expression that reflected the diversity, cultural richness and spirit of togetherness of the BRICS family.The Symphony showcased different instruments from BRICS countries and finds synergy of music and India's classical dance traditions with BRICS bridging musical cultures across nations. The musical event embodied the spirit of Building a Better World Together, through cultural exchanges. It celebrated the diversity of artistic expressions, human experiences and human bonding. The BRICS Symphony showcased the rich cultures and diverse civilizations of BRICS anchored in India's unique quality of being the land of cultural diversity.

**CB/AMAN/0440**

**SHUKLA** **MP-II**
**13.09.2026**

**TENNIS-ATP CHALLENGER**

In tennis, India's SD Prajwal Dev, partnering France's Constantin Bittoun Kouzmine, has won his second ATP Challenger doubles title at the Sport Festival Challenger in Phan Thiet, Vietnam. The top-seeded Indo-French duo defeated Japan's Yamato Sueoka and Naoki Tajima 6-1, 7-6 in the final yesterday. This is Dev's second ATP Challenger Tour doubles title. His maiden title came in 2023 at the President's Cup in Kazakhstan, where he partnered fellow Indian Niki Kaliyanda Poonacha.

The Challenger 50 event, played on hard courts, began on the 7th of this month and concludes today.

**CB/BAIG/NET/0429**

**SHUKLA** **MP-I**
**13.09.2026**

**SHAH MUMBAI VISIT**

Union Home Minister Amit Shah began a three-day visit to Mumbai yesterday, during which he will visit the Asiatic Society of Mumbai and attend the sixth Akhil Bharatiya Rajbhasha Sammelan, a conference focused on Hindi.

At the Asiatic Society of Mumbai, the Home Minister will inaugurate a specially curated exhibition of manuscripts titled "Shri Ganesh Dnyanarati". He will also visit the library, inspect the work of the manuscript conservation laboratory at the Asiatic Society, and address the gathering.

Today, Mr. Shah is scheduled to attend the GJEPC Awards function at the Bharat Diamond Bourse in BKC.

Tomorrow, the Home Minister is scheduled to attend the Rajbhasha Sammelan at the CIDCO Exhibition Centre in Vashi, Navi Mumbai.

He is also scheduled to visit Lalbaugcha Raja.

CB/**C. PRARTHNA/MADHURI PANGE/MUMBAI/MAIL/0434**

**SHUKLA** **MP-II**
**13.09.2026**

**NEPAL FLOOD TOLL**

In Nepal, the death toll from flash floods has risen to 1,386, with more bodies recovered from eight affected districts.The floods, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border on 26th of the last month, devastated towns and villages in northern and central Nepal.According to the National Disaster Risk Reduction and Management Authority, 104 of the recovered bodies have so far been identified and handed over to families. Around 5,130 people are still reported missing.Security forces continue search and rescue operations. More than 13,700 people have been rescued so far, while 339 people are undergoing treatment in hospitals.

Meanwhile, over 3,700 people are staying in temporary shelters across Rasuwa, Nuwakot and Dhading districts.

**CB/BAIG/PTI/NET/0422**

**SHUKLA** **MP-II**
**13.09.2026**

**ANTHROPIC CEO-AI**

Anthropic CEO Dario Amodei has called for the artificial intelligence industry to slow its rapid development, saying safety measures need time to catch up with the technology. Mr Amodei warned that without stronger safeguards, AI could, within six to 12 months, become capable of leading a swarm that could potentially take over the internet, among other risks. He said AI development should continue, but the risks are serious and companies and governments need time to address them.OpenAI CEO Sam Altman and xAI chief Elon Musk have backed the call. Mr Altman said OpenAI would adopt one of Mr Amodei’s proposed safety measures, while Mr Musk said, Dario is right.The warning comes amid growing concerns over the potential misuse of AI. Anthropic recently said it had blocked attempts to use its models for malicious activities, including cyberattacks,

surveillance and research that could contribute to biological weapons.

**CB/BAIG/PTI/NET/0425**

**SHUKLA** **MP-II** **13.09.2026**

**CRICKET - IND-AFG T20I**

In Men's cricket, India will begin their three-match Twenty20 International series against Afghanistan today at the Arun Jaitley Stadium in Delhi. The first match will start at 7 PM Indian time.The second T20I will be played on Tuesday, followed by the third and final match on Thursday. All three games will be held at the same venue and begin at the same time.T20 captain Shreyas Iyer will lead the Indian side, with Tilak Varma as his deputy. The pace attack includes Jasprit Bumrah, Arshdeep Singh and Yash Thakur.Wicketkeeper-batter Sanju Samson returns to the squad, while spinner Varun Chakaravarthy is also back after recovering from injury. Teenage batter Vaibhav Sooryavanshi has also been named in the team.India have dominated their head-to-head record against Ibrahim Zadran-led Afghanistan, winning eight of their nine T20Is. One match ended without a result.

**CB/BAIG/NET/0403**

**SHUKLA** **MP-II** **13.09.2026**

**CRICKET-T20 ASIA CUP**

In T20 Women's Asia Cup cricket final, India will face defending champions Sri Lanka in Dubai today. The summit clash will begin at 8 PM Indian time. Seven-time champions India reached the final unbeaten, topping Group A with three wins before defeating Bangladesh by 40 runs in the semi-final.

Sri Lanka also secured their spot in the final, winning all three of their group matches before defeating Pakistan by four wickets in the semi-final.

Although India remain the most successful team in Women's Asia Cup history with seven titles, Sri Lanka had previously defeated them in a 2024 title clash, securing their maiden Asia Cup crown.

**CB/BAIG/NET/0408**

**SHUKLA MP-I 13.09.2026**

**IMD - WEATHER**

The India Meteorological Department (IMD) has issued a red colour warning for heavy to very heavy rainfall with extremely heavy rainfall in Gujarat region today. Weather department said, Madhya Pradesh, West Madhya Pradesh, Saurashtra and Kutch are expected to face heavy to very heavy rainfall. According to IMD, coastal Andhra Pradesh, Rajasthan, Haryana, Punjab, Chandigarh, Uttarakhand, west Bengal, Sikkim and parts of north-east are likely to experience heavy rainfall today. Met department said that thunderstorm and lightning conditions will continue in Bihar, Jharkhand and Andaman Nicobar. The weather agency also predicted that Delhi is likely to witness isolated heavy rainfall for the next five days.

Meanwhile, Kerala and Mahe are expected to face hot and humid weather conditions today.

**SINGHAL EP-I 12.09.2026**

**SHIVRAJ-LAKHPATI DIDI**

Agriculture and Farmers’ Welfare Minister Shivraj Singh Chouhan today held a virtual conversation with Lakhpati didis, women from self help groups and beneficiaries of the Pradhan Mantri Awas Yojana-Gramin across the country. In a social media post, Mr Chouhan said that these women have set an example of empowerment by becoming lakhpatis. He expressed happiness on witnessing their hard work and self-confidence. Mr Chouhan said that the government will leave no stone unturned to help these women become crorepati didis.

**<><>SAUMYA/AMAN/1923 HRS**